www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
గురువారం
02-04-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 101
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 5

# పండగల ప్రజాపాలన!

- ప్రతి గ్రామ సభకు ఒక ప్రత్యేక అధికారి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, ఏప్రిల్ 01,(సిరిన్యూస్) ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. ఏప్రిల్, 2న నిర్వహించబోయే గ్రామ సభలు, మున్సిపల్ వార్డుల్లో సభల నిర్వహణపై అధికారులతో గూగుల్ మీట్ ద్వారా పలు సూచనలు చేశారు.






# రూ.. కోట్ల భూములు! కబ్జా కోరల్లో

## 'ఎర్రకుంట'కు భూ మాఫియా ఎసరు

### చెరువు శిఖం, అసైన్డ్ భూములపై కన్ను

### పెద్దశంకరంపేటలో ఆగని ఆక్రమణలు

- శిఖం భూమిలో అడ్డంగా 40 ఫీట్ల రోడ్డు
- సర్వే నంబర్ 1లో 19 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ సైతం మింగేశారు
- ఫోర్జరీ పత్రాల సృష్టి.. ప్రభుత్వ భూముల అమ్మకం
- అధికారుల అండతోనే రెచ్చిపోతున్న కేటుగాళ్లు
- ఎర్రకుంటపై విచారణ జరిపి.. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి
- ఎఫ్‌సీఐ మాజీ డైరెక్టర్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్
- ఆయన నేతృత్వంలో కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు ఫిర్యాదు

మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండల కేంద్రంలో భూ కబ్జాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. జీవరాశులకు ఆధారమైన చెరువులు, కుంటలతో పాటు కోట్ల విలువైన ప్రభుత్వ భూములు భూ రాబందుల చేతుల్లో చిక్కుకుంటున్నాయి. ముఖ్యంగా తిరుమలాపూర్ సమీపంలోని ఎర్రకుంట చెరువు శిఖం భూమిని అక్రమార్కులు సాహసించి కబ్జా చేస్తుండటం స్థానికంగా కలకలం రేపుతోంది. రక్షించాల్సిన అధికారులే మౌనంగా ఉండటంతో కబ్జాదారులు బాహాటంగానే అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ తతంగమంతా స్థానిక, జిల్లా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)




# అక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదు

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెచ్చరిక
- కొత్లాపూర్‌లో అసైన్డ్ భూమి కేటాయింపుపై వివాదం
- 50 ఏళ్లుగా సాగు చేస్తున్న రైతుకు అన్యాయం జరిగిందని ఆగ్రహం
- పోలీసుల బెదిరింపులు, పంట ధ్వంసంపై తీవ్ర ఆగ్రహం
- జిల్లా కలెక్టర్‌కు లేఖ.. తక్షణ విచారణకు డిమాండ్

2





# మహిపాల్ రెడ్డి.. నీ అవినీతికి చరమగీతం పాడుతా!

- మహిపాల్ రెడ్డికి కాటా శ్రీనివాస్ గౌడ్ బహిరంగ హెచ్చరిక
- "వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలి"
- "వెన్నుపోటు రాజకీయాలతో గెలిచావు"
- పది రోజులు ముందే బీఫారం వచ్చి ఉంటే నీ పతనం ఖాయం
- "నీ ఆరోపణలపై శివాలయంలో ప్రమాణానికి సిద్ధమా?"
- ఎమ్మెల్యే భూదందాల చిట్టా విప్పిన కాంగ్రెస్ నేత

4

పటాన్‌చెరు రాజకీయాల్లో మళ్లీ మాటల యుద్ధం



రామచంద్రపురం, ఏప్రిల్ 1 (సిరిన్యూస్): పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో సంచలన ఆరోపణలు చేశారు. మహిపాల్ రెడ్డి అవినీతి సామ్రాజ్యాన్ని బద్దలు కొడతానని, ఆయన అవినీతి బాగోతాన్ని పూర్తిగా బయటపెడతానని హెచ్చరించారు. తన స్థాయి గురించి మాట్లాడే అర్హత మహిపాల్ రెడ్డికి లేదని కాటా శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. పార్టీలు మారడం, భూకబ్జాలు చేయడమే ఆయన స్థాయి అని ఎద్దేవా చేశారు. తమ కుటుంబం ఆస్తులు అమ్ముకుని పేదలకు అండగా నిలిచిన చరిత్ర కలిగినదని, నియోజకవర్గంలో తమ కుటుంబం పేరుతో కాలనీలు ఉన్నాయని గుర్తు చేశారు. నీకు రాజకీయ భిక్ష పెట్టిందే కాటా కుటుంబమని, అలాంటి కుటుంబంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో తమ కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు.

# కల్తీ కల్లు ను ఉపేక్షించేది లేదు

- డిపోలపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తాం
- రామాయంపేట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి వెల్లడి

**రామాయంపేట, ఏప్రిల్ 1 (సిరి న్యూస్):** కల్తీ కల్లును ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, స్థానిక ఎస్సై విజయ్ సిద్ధార్థ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు డిపోలపై దాడులు చేసి చర్యలు తీసుకుంటారని రామాయంపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి వెల్లడించారు. బుధవారం నాడు సిరి పత్రికలో రామయంపేట మండలంలో కల్తీకల్లు (డబ్బా కల్లు )విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని, ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇచ్చినా వారు స్పందించడం లేదని పర్వతాపూర్ సర్పంచ్ తార్య నాయక్ పేరిట వార్త వచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే.. ఈ విషయంలో కల్తీ కల్లు పై తీసుకుంటున్న చర్యలు ఏంటనీ ఎక్సైజ్ సీఐ నీ వివరణ కోరగా ఆయన పై విషయం వెల్లడించారు. కల్తీకల్లు పై ఎవరు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కల్లు దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు.






# పండగల ప్రజాపాలన!

- జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు
- ప్రతి గ్రామ సభకు ఒక ప్రత్యేక అధికారి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్


**మెదక్, ఏప్రిల్ 01,(సిరిన్యూస్)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు.ఏప్రిల్, 2న నిర్వహించబోయే గ్రామ సభలు, మున్సిపల్ వార్డుల్లో సభల నిర్వహణ పై బుధవారం మండల ప్రత్యేక అధికారులు,ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా పలు సూచనలు చేశారు.గ్రామ సభలు,మున్సిపల్ సభలు పండగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ సభల్లో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని ఆదేశించారు.అదేవిధంగా గ్రామాల్లో టామ్ టామ్ చేయించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ రెండున్నర సంవత్సరాల్లో అనేక సంక్షేమ అభివృద్ధి పనులను చేపట్టిందని,అదే విధంగా కొత్తగా మరికొన్ని పతాకాలు చేపట్టబోతుందన్నారు.ఈ అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వార ఆయా గ్రామ పంచాయతీలు, వార్డు, మున్సిపాలిటీలో ఏ మేరకు అభివృద్ధి పనులు జరిగాయో , ఖర్చు చేసిన నిధులు తదితర విషయాలను గ్రామ సభ సందర్భంగా ప్రజలకు వివరించాలని సూచించారు. కొత్త పథకాల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు.ఆయా గ్రామాల్లో ఇచ్చిన రైతు భరోసా, రుణ మాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందిన లబ్దిదారులు ఎంతమంది ఉన్నారు, 500 రూపాయలకే సిలిండర్, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు తదితర అన్ని వివరాలతో కూడిన కరదీపికలు తయారు చేయించి గ్రామ సభకు వచ్చే ప్రతి ఒక్కరికి అందజేయాలని సూచించారు. లబ్ధిదారుల పేర్లు సైతం చదివి వినిపించాలని చెప్పారు. ఎవరైనా అర్జీలు ఇచ్చేవారు ఉంటే వాళ్లనుండి దరఖాస్తులు తీసుకునేందుకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అర్జీలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభకు అత్యధికంగా ప్రజలు వచ్చే విధంగా చూడాలని, గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా టెంట్, షామియానా, మంచినీరు, ముఖ్యమంత్రి సందేశం చూసేందుకు టి.వి తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి గ్రామ సభకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు.సభ ఉదయం 10 గంటలకు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, సభ ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాలను మినిట్ టు మినిట్ కార్యక్రమాలను వివరించాలన్నారు. ఈ గూగుల్ మీట్లో అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య,మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదు

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెచ్చరిక
- కొత్లాపూర్‌లో అసైన్డ్ భూమి కేటాయింపుపై వివాదం
- 50 ఏళ్లుగా సాగు చేస్తున్న రైతుకు అన్యాయం జరిగిందని ఆగ్రహం
- పోలీసుల బెదిరింపులు, పంట ధ్వంసంపై తీవ్ర ఆగ్రహం
- జిల్లా కలెక్టర్‌కు లేఖ.. తక్షణ విచారణకు డిమాండ్

**సంగారెడ్డి, ఏప్రిల్ 1 (సిరి న్యూస్):** సంగారెడ్డి మండలం కొత్లాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 294/2లో సుమారు 3 ఎకరాల 20 గుంటల అసైన్డ్ భూమి కేటాయింపుపై వివాదం చెలరేగింది. ఈ భూమిని టీజీఐఐసీ పేరిట కుసుమ్ కుమార్ అనే వ్యక్తికి కేటాయించినట్లు సమాచారం వెలుగులోకి రావడంతో విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొండాపూర్ మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన రాజ్ మహమ్మద్ ఈ సమస్యను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణమే స్పందించారు. బాధితుడు గత 50 సంవత్సరాలుగా ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, సరైన పరిహారం చెల్లించకుండా అధికారుల చర్యలు అన్యాయమని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పోలీసుల సహకారంతో బాధితుడిని భయభ్రాంతులకు గురిచేస్తూ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని బెదిరించడం, సాగులో ఉన్న కంది పంటను ధ్వంసం చేయడం వంటి చర్యలు పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. రైతు జీవనాధారాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. గతంలో ఏపీఐఐసీ ద్వారా ఈ భూమిని ఇతరులకు కేటాయించే ప్రయత్నాలు జరిగాయని, ప్రస్తుతం టీజీఐఐసీ ద్వారా కుసుమ్ కుమార్‌కు కేటాయించినట్లు వస్తున్న సమాచారం అనుమానాలకు తావిస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. మొత్తం వ్యవహారంలో పారదర్శకత లోపించిందని అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని అత్యంత గంభీరంగా పరిగణించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసి పూర్తి వివరాలు వెల్లడించారు. అక్రమ భూమి కేటాయింపుపై తక్షణ విచారణ జరిపి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, బాధిత రైతుకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా, భూమి స్వాధీనం, కేటాయింపుల విషయంలో చట్టబద్ధమైన విధానాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. బాధిత రైతుకు సరైన పరిహారం లేదా హక్కుల పరిరక్షణ చేయాలని కోరారు. ప్రజల హక్కుల పరిరక్షణలో ఎప్పుడూ ముందుంటాం. నియోజకవర్గంలో ఎవరికైనా అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు" అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.





తేది : 31-03-2026

CHINTA PRABHAKAR
Member of Legislative Assembly
(39-Sangareddy) Telangana


Residence :
H.No. 4-1-1/8/5
S S Enclave, Sadasivpet,
Dist. Sangareddy,
Telangana - 502291.
Phone : 9949252626

ధన్యవాదములతో ,







# కబ్జా కోరల్లో రూ.. కోట్ల భూములు!

## 'ఎర్రకుంట'కు భూ మాఫియా ఎసరు

### చెరువు శిఖం, అసైన్డ్ భూములపై కన్ను

పెద్దశంకరంపేటలో ఆగని ఆక్రమణలు

- శిఖం భూమిలో అడ్డంగా 40 ఫీట్ల రోడ్డు
- సర్వే నంబర్ 1లో 19 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ సైతం మింగేశారు
- ఫోర్జరీ పత్రాల సృష్టి.. ప్రభుత్వ భూముల అమ్మకం
- అధికారుల అండతోనే రెచ్చిపోతున్న కేటుగాళ్లు
- ఎర్రకుంటపై విచారణ జరిపి.. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి
- ఎఫ్‌సీఐ మాజీ డైరెక్టర్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్
- ఆయన నేతృత్వంలో కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు ఫిర్యాదు

మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండల కేంద్రంలో భూ కబ్జాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. జీవరాశులకు ఆధారమైన చెరువులు, కుంటలతో పాటు కోట్ల విలువైన ప్రభుత్వ భూములు భూ రాబందుల చేతుల్లో చిక్కుకుంటున్నాయి. ముఖ్యంగా తిరుమలాపూర్ సమీపంలోని ఎర్రకుంట చెరువు శిఖం భూమిని అక్రమార్కులు సాహసించి కబ్జా చేస్తుండటం స్థానికంగా కలకలం రేపుతోంది. రక్షించాల్సిన అధికారులే మౌనంగా ఉండటంతో కబ్జాదారులు బాహాటంగానే అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ తతంగమంతా స్థానిక, జిల్లా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

### సర్వే నంబర్ 258లో అక్రమ నిర్మాణాలు..

తిరుమలాపూర్ శివారులోని సర్వే నంబర్ 258లో ఉన్న సుమారు 2.27 ఎకరాల ప్రభుత్వ శిఖం భూమిపై కబ్జాదారుల కన్ను పడింది. ఇందులో ఇప్పటికే దాదాపు రెండెకరాల భూమిని ఆక్రమించి, రాజకీయ నేతల అండదండలతో బహుళ అంతస్తుల భవనాలను నిర్మించారు. అంతేకాకుండా, ఒక ప్రైవేట్ వెంచర్ ప్రయోజనం కోసం ఏకంగా చెరువు భూమి గుండా 40 ఫీట్ల వెడల్పుతో మట్టి రోడ్డును కూడా ఏర్పాటు చేయడం గమనార్హం. ప్రైవేట్ సంస్థలు సైతం ఇక్కడ యథేచ్ఛగా వ్యాపారాలు సాగిస్తూ ప్రభుత్వ ఆస్తులను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నాయి.



### అసైన్డ్ భూములు పక్కదారి

చెరువు శిఖం భూములే కాకుండా, సర్వే నంబర్ 1లో హైవేకు ఆనుకొని ఉన్న 19 ఎకరాల విలువైన ప్రభుత్వ అసైన్డ్ భూమిని సైతం అక్రమార్కులు వదలడం లేదు. ఇతర సర్వే నంబర్లను అడ్డుపెట్టుకుని ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఈ భూములను ఆక్రమిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారంలో కొందరు స్థానిక అధికారులకు, కబ్జాదారులకు మధ్య లక్షలాది రూపాయల మేర నగదు చేతులు మారినట్లు స్థానికులు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

### అధికారుల తీరుపై ఆగ్రహం..

ప్రభుత్వ భూములు కళ్లముందే కబ్జాకు గురవుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమాలను అడ్డుకోవాలని స్థానికులు కోరినప్పటికీ, ఫలితం లేకపోవడంతో సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు ఫిర్యాదు చేశారు. మాజీ ఎంపీపీ విగ్రహం శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బాధితులు కలెక్టర్‌ను కలిసి ఎర్రకుంట శిఖం భూమిని కాపాడాలని, అలాగే కబ్జాకు గురైన అసైన్డ్ భూములను పేదలకు పంపిణీ చేయాలని కోరారు.

### సమగ్ర విచారణకు డిమాండ్

భవిష్యత్తు తరాల సాగునీటి అవసరాలను తీర్చే చెరువులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పెద్దశంకరంపేట భూ కబ్జాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి కబ్జాదారులతో చేతులు కలిపిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.





# మహిపాల్ రెడ్డి.. నీ అవినీతికి చరమగీతం పాడుతా!

- మహిపాల్ రెడ్డికి కాటా శ్రీనివాస్ గౌడ్ బహిరంగ హెచ్చరిక
- "వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలి"
- "వెన్నుపోటు రాజకీయాలతో గెలిచావు"
- పది రోజులు ముందే బీఫారం వచ్చి ఉంటే నీ పతనం ఖాయం
- "నీ ఆరోపణలపై శివాలయంలో ప్రమాణానికి సిద్ధమా?"
- ఎమ్మెల్యే భూదందాల చిట్టా విప్పిన కాంగ్రెస్ నేత
- పటాన్‌చెరు రాజకీయాల్లో మళ్లీ మాటల యుద్ధం

**రామచంద్రపురం, ఏప్రిల్ 1 (సిరిన్యూస్):** పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో సంచలన ఆరోపణలు చేశారు. మహిపాల్ రెడ్డి అవినీతి సామ్రాజ్యాన్ని బద్దలు కొడతానని, ఆయన అవినీతి బాగోతాన్ని పూర్తిగా బయటపెడతానని హెచ్చరించారు. తన స్థాయి గురించి మాట్లాడే అర్హత మహిపాల్ రెడ్డికి లేదని కాటా శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. పార్టీలు మారడం, భూకబ్జాలు చేయడమే ఆయన స్థాయి అని ఎద్దేవా చేశారు. తమ కుటుంబం ఆస్తులు అమ్ముకుని పేదలకు అండగా నిలిచిన చరిత్ర కలిగినదని, నియోజకవర్గంలో తమ కుటుంబం పేరుతో కాలనీలు ఉన్నాయని గుర్తు చేశారు. నీకు రాజకీయ భిక్ష పెట్టిందే కాటా కుటుంబమని, అలాంటి కుటుంబంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో తమ కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు.

### భూదందాలపై ఆరోపణల వరద

ఎమ్మెల్యే చేస్తున్న భూదందాలను ఆధారాలతో బయటపెడతానని కాటా శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సర్వే నంబర్ 62లో శంకర్ లాల్‌కు కేటాయించిన భూమిలో ప్లాట్లు వేసారని ఆరోపించారు. 64, 65 సర్వే నంబర్లకు సంబంధించి ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇంద్రేశం పరిధిలోని 453, 178 సర్వే నంబర్లలో ప్లాట్లు వేసి వందల కోట్లు సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఆస్తులకు సంబంధించి ఈడీ అటాచ్ చేసిన పత్రాలను కూడా బహిరంగపరిచినట్లు తెలిపారు. నెలకు రెండు లక్షల జీతం వచ్చే వ్యక్తి వేల కోట్లు ఎలా సంపాదించారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.




### వెన్నుపోటు రాజకీయాలు.. బీ-ఫారం వ్యాఖ్య

మహిపాల్ రెడ్డి మూడు సార్లు వెన్నుపోటు రాజకీయాలతోనే గెలిచారని కాటా శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఎన్నికలకు పది రోజుల ముందు తనకు బీ-ఫారం వచ్చి ఉంటే ఫలితం వేరేలా ఉండేదని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రెండేళ్లలో ఎమ్మెల్యే అవినీతి బాగోతాన్ని పూర్తిగా బయటపెడతానని హెచ్చరించారు. అవసరమైతే తన ప్రాణ త్యాగానికైనా సిద్ధమని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాటా శ్రీనివాస్ గౌడ్ చేసిన ఈ ఘాటు వ్యాఖ్యలు పటాన్‌చెరు రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి.

### శివాలయంలో ప్రమాణానికి సవాల్

మున్సిపల్ చైర్మన్ పదవి కోసం తాను డబ్బులు తీసుకున్నానన్న ఆరోపణలను నిరూపించాలని మహిపాల్ రెడ్డికి సవాల్ విసిరారు. ఆరోపణలు నిజమైతే బీరంగూడ శివాలయంలో ఉదయం 11 గంటలకు పసుపు బట్టలతో ప్రమాణం చేద్దామని బహిరంగ సవాల్ విసిరారు. తన సర్పంచ్ పదవిని మాజీ మంత్రి టి హరీశ్ రావుతో కలిసి మహిపాల్ రెడ్డి తొలగించారని ఆరోపించారు.

# గద్దర్‌కు 'తెలంగాణ జాతిపిత' హోదా ఇవ్వాలి

- -సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మేధావుల గర్జన
- -ఏప్రిల్ 6న తెల్లాపూర్‌లో భారీ బహిరంగ సభ




**రామచంద్రపురం, ఏప్రిల్ 1 (సిరి న్యూస్):** తెలంగాణ ప్రజా ఉద్యమాలకు ప్రతీకగా నిలిచిన ప్రజా యుద్ధనౌక గద్దర్ (గుమ్మడి విఠల్ రావు)ను అధికారికంగా 'తెలంగాణ జాతిపిత'గా ప్రకటించాలని మేధావులు, ఉద్యమకారులు డిమాండ్ చేశారు. సోమాజి గూడ ప్రెస్ క్లబ్‌లో 'గద్దర్ గళం' ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానం చేశారు. సమావేశంలో 'గద్దర్ గళం' సభ్యులు కొల్లూరి సత్తయ్య, కొల్లూరి భరత్, ప్రముఖ మేధావి కంచె ఐలయ్య, ఉద్యమకారులు పాశం యాదగిరి, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన గద్దర్‌కు 'తెలంగాణ జాతిపిత' హోదా ఇవ్వడం సముచితమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారికంగా ప్రకటించాలని, లేనిపక్షంలో పల్లె పల్లెల్లో ప్రజా ఉద్యమం చేపట్టి ప్రజలతో కలిసి గద్దర్‌ను 'తెలంగాణ జాతిపిత'గా స్వయంగా ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై కూడా వక్తలు స్పందించారు. తెలంగాణ కోసం నిరంతర పోరాటం చేసిన వ్యక్తికే జాతిపిత హోదా ఉండాలని, ఆ అర్హత గద్దర్‌కే ఉందని స్పష్టం చేశారు. శరీరంలో బుల్లెట్లు ఉన్నప్పటికీ ఉద్యమాన్ని విడిచిపెట్టకుండా తెలంగాణ సాధన కోసం దశాబ్దాల పాటు పోరాడిన యోధుడు గద్దర్ అని కొనియాడారు. గద్దర్ చేసిన త్యాగాలను గుర్తిస్తూ ఆయనను తెలంగాణ జాతిపితగా స్థాపించే వరకు పోరాటం కొనసాగుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఏప్రిల్ 6న తెల్లాపూర్‌లోని గద్దర్ సర్కిల్ వద్ద రోజంతా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు, ప్రజా గాయకులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు భారీగా హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణ నలుమూలల నుండి ప్రజలు, గద్దర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 'గద్దర్ గళం' సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి మేధావులు, సీనియర్ జర్నలిస్టులు, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

- పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, బీఆర్ఎస్ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి





**రామచంద్రపురం, ఏప్రిల్ 1, (సిరి న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని బీహెచ్ఈఎల్ ఎం.ఐ.జి కాలనీలో శ్రీ రామాలయము ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ హనుమాన్ విజయోత్సవం మరియు 27 అడుగుల శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తి పారవశ్యంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాజరయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి భక్తి శ్రద్ధలతో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆదర్శ్ రెడ్డి శ్రీ అభయ ఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆలయాలు ప్రజలకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించడమే కాకుండా సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. 27 అడుగుల భారీ విగ్రహ ప్రతిష్ఠతో ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భీమ్ రెడ్డి, సత్యనారాయణ, టి.వి. రావు, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, నాగమణి, సొసైటీ మాజీ డైరెక్టర్లు వెంకట్ రావు, నారాయణ గౌడ్, నీలకంఠం, రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, సంపత్ గౌడ్, చిన్న, రాకేష్ రెడ్డి, కుమార్, స్థానిక నాయకులు భాస్కర్ ముదిరాజ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లాపూర్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ

**ముఖ్య అతిథిగా ఆదర్శ్ రెడ్డి**

**రామచంద్రపురం, ఏప్రిల్ 1 (సిరి న్యూస్):** తెల్లాపూర్‌లో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారి పాద సేవలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తుల నడుమ ఘనంగా సాగింది. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో భక్తి భావంతో నిర్వహించిన పడి పూజ కార్యక్రమం ఎంతో ఆదర్శవంతంగా జరిగిందని ప్రశంసించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులు ప్రభు చారి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బుచ్చి రెడ్డి, మాజీ కౌన్సిలర్ కంజర్ల శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, భక్తులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జనగణన చేపట్టే ఇండ్ల బ్లాకుల రూపకల్పన

- పటిష్టంగా చేపట్టాలి... జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ ప్రతినిధి,ఏప్రిల్01(సిరి న్యూస్)** పకడ్బందీగా మొదటివిడుత లో జనగణన చేపట్టే ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తాసిల్దార్లను ఆదేశించారు. బుధవారం టెక్మాల్ మండల కేంద్రంలోని ఇండ్ల గణన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జన గణన మొదటి దశలో బాగంగా చేపట్టే ఇండ్ల గణన ప్రక్రియ వచ్చే నెల మే 11నుంచి జూన్ 09 వరకు నిర్వహించే ఇండ్ల గణనకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల గణన జాబితా బ్లాక్ లను తయారు చేయడానికి మండలంలోని ఒక రెవెన్యూ గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని గరిష్టంగా 300ఇండ్లు లేదా 800 జనాబా ఉండేటట్లు ఇండ్ల గణన బ్లాక్ లను సిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా తయారు చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా పటిష్టంగా జనగణన బ్లాకుల రూపకల్పన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు . సిఎంఎంఎస్ పోర్టల్ నిర్వహణ చేసే ప్రక్రియ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చేసేందుకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, ఎంపీడీవోలు అధికారులు పాల్గొన్నారు.




# నూతన కార్మిక కోడ్‌లకు వ్యతిరేకంగా బ్లాక్ డే

- పటాన్‌చెరులో ఐఎన్టీయూసీ భారీ నిరసన

**పటాన్‌చెరు, ఏప్రిల్ 1 (సిరి న్యూస్):** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు నూతన కార్మిక కోడ్‌లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా చేపట్టిన బ్లాక్ డే నిరసనలో భాగంగా పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో భారీగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఏషియన్ పెయింట్స్ పరిశ్రమ వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కొల్కురి నరసింహారెడ్డి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు నూతన కార్మిక కోడ్‌లు కోట్లాది కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు. ఇప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేసి నాలుగు కోడ్‌లుగా మార్చడం కార్మికులకు తీవ్ర అన్యాయమని తెలిపారు. అఖిల భారత ఐఎన్టీయూసీ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా బ్లాక్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అమలులోకి తీసుకొస్తున్న ఈ నూతన కార్మిక చట్టాలతో దేశంలోని సుమారు 40 కోట్ల మంది కార్మికుల హక్కులకు భంగం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చిన ఆయన, కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు కార్మిక కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులపై బలవంతంగా చట్టాలను రుద్దడాన్ని నిలిపివేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏషియన్ పెయింట్స్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అమర్ సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, మహేష్, భోజరాజు, వేణుగౌడ్, సుబ్బయ్యతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# హనుమాన్ మాలదారుల శోభాయాత్ర

- జైశ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణలతో పాదయాత్ర
- స్వాముల దివ్య దర్శనం
- తెలంగాణ లో తూప్రాన్ మరో కొండా గుట్టుగా వెలిసింది



**తూప్రాన్, ఏప్రిల్ 1 (సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం రోజు హనుమాన్ జయంతి పురస్కరించుకొని మాలాధారణ చేసిన 250 మంది హనుమాన్ స్వాములు ఇరుముడి ధరించి ఆలయ పూజారి గురుస్వామి ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో ఎర్రటి ఎండలో భారీ పాదయాత్రతో శోభాయాత్ర నిర్వహించారు

40 సంవత్సరాలుగా తూప్రాన్ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం లో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నాట్లు గుడి ప్రధాన పూజారి ఆత్రేయ శర్మ తెలిపారు తెలంగాణ లోనే మరో కొండా గట్టు ఆంజనే య స్వామి ఆలయం గా ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో కొలిసి మొక్కితే కోరికలు తీర్చే స్వామిగా విరజిల్లుతున్నారు వ్యాపార అభివృద్ధి వివాహాలు ఉద్యోగం సంతానం లాంటి కోరికలకు నెరవేర్చే కొలువైన దేవుడు శ్రీ వీరాంజనేయు డు అని ఆయన తెలిపారు ఉదయము పుణ్యవచనం హోమం ఇరు ముడి శోభయాత్ర రేపు గురువారం రోజు ఉదయం ఆంజనేయు స్వామి చందన అభి షేకం లక్ష ఆకుపూజ లక్ష పుష్పర్చన సాము హిక సత్యనారాయణ స్వామి వ్రతాలు అనంతరం మహా అన్నధానం ఉంటుంది భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని ప్రధాన పూజారి ఆత్రేయ శర్మ కోరారు

# అద్దె భవనము.. అరకొర వసతులు

- గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి తప్పని ఇక్కట్లు



**వెల్దుర్తి, ఏప్రిల్ 01,( సిరి న్యూస్):** ఓవైపు అద్దె భవనం, మరోవైపు అరకొర వసతుల మధ్య పంచాయతీ కార్యాలయాన్ని నెట్టుకొస్తున్నారు. వెల్దుర్తి మండలంలోని ఆరెగూడెం గ్రామానికి, గ్రామపంచాయతీ కార్యాలయా సొంత భవనం కల నెరవేరడం లేదు. దీంతో అసౌకర్యాల నడుమ సిబ్బంది పని చేయాల్సి వస్తుంది. నూతన గ్రామపంచాయతీగా ఏర్పడగా, అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంజూరు చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అట్టి మంజూరు చేయబడిన భవనానికి స్లాబ్ దశలోనే ఆగిపోవడం గమనార్హం. అంతేకాకుండా గ్రామానికి సుమారు అర కిలోమీటర్ దూరంలో ఉండడం కూడా గ్రామస్తులకు ఇబ్బందిగానే ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న అద్దె భవనంలో ఉన్న గ్రామపంచాయతీ భవనానికి అద్దె కూడా సరిగ్గా చెల్లిస్తలేరని భవన యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ మధ్యకాలంలో అదే భవనంలో తైబజార్ వేలం నిర్వహించగా సరైన స్థలం లేక సర్పంచ్ తో పాటు వార్డ్ మెంబర్లు అలాగే అధికారులు కిందే కూర్చొని వేలం పాటను నిర్వహించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అట్టి గ్రామపంచాయతీ భవనా నిర్మాణాన్ని తిరిగి మొదలుపెట్టాలని సర్పంచ్ వెన్నవరం చైతన్య రెడ్డి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంత రెడ్డి, మాజీ సర్పంచ్ పాల్వంచ శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.




# సోషల్ మీడియా లో చూసి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు



**పాపన్న పేట ఏప్రిల్ 1, (సిరి న్యూస్):** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల శిరీష ప్రసూతి నిమిత్తం మెదక్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వెళ్లడంతో ఆమెకు అత్యవసరంగా ఏ నెగటివ్ రక్తం అవసరమని డాక్టర్లు తెలియజేశారు. దీంతో కుటుంబస్తులు సోమవారం రోజు సోషల్ మీడియాలో ఏ నెగటివ్ రక్తం అత్యవసరం అని మెసేజ్ పోస్ట్ చేయడంతో, టేక్మాల్ మండలం బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సుంకరి కృష్ణ తక్షణం స్పందించి నాది కూడా ఏ నెగటివ్ రక్తం అని రక్తదానం చేస్తానని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో ఈరోజు మెదక్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో నేరెళ్ల శిరీషకు రక్తదానం చేశారు. ఉపాధ్యాయుని ఉదారత పట్ల కుటుంబ సభ్యులు అభినందించి, ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## చిన్నకోడూరు AMC చైర్మన్ మీసం మహేందర్ యాదవ్



**సిద్దిపేట ఏప్రిల్ 1 సిరి న్యూస్ )** కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో రైతులపై చిత్త శుద్ధితో రైతును రాజు చేయడమే లక్షంగా ముందుకు వెళుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ అన్నారు ఈ సందర్భంగా చిన్న కోడూరు మార్కెట్ కమిటీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశం లో అయన మాట్లాడుతూ గత BRS ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలు కాంగ్రెస్ రైతు ప్రభుత్వం లో పునరావృతం కాకుండా రైతు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి గారి సహకారంతో రైతుల సమస్యలు తీర్చుకుంటూ ప్రభుత్వనీకి రైతులకు మధ్య వారధిగా పనిచేస్తు తమ పాలక వర్గం ముందుకు వెళుతుందన్నారు. అంతేకాకుండా ఈ పాలకవర్గ సమావేశంలో ప్రధాన ఎజెండా గా చర్చించినా విషయలపై ఆయన స్పందిస్తూ రాబోయే వారం రోజుల్లో రైతుల పంటా చేతికి వచ్చే సమయానికి రైతులకు కొనుగోలు సెంటర్ విషయంలో తూకం,ప్యాడి క్లినర్ లు, బార్ధన్, రైస్ మిలర్లలు విషయం లో రైతులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారన్నారు అలాగే గంగాపూర్ లో మూత పడిన మిర్చి మార్కెట్ సమస్య పరిష్కరిస్తు తొందరలోనే ప్రారంభిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బుస్సా రాజశేఖర్, డైరెక్టర్లు నముండ్ల వినోద్, రాజ వర్ధన్ రెడ్డి, విజయ్ రెడ్డి, పాకాల భూపతి రెడ్డి, మహమ్మద్ సలీం, తాళ్లపల్లి రాజు, సింగిరాల బాల్లక్ష్మి, దేవరాయ సోనీ, ద్యావ కరుణాకర్, మాచిరెడ్డి మహిపాల్ రెడ్డి, రాగుల అశోక్, గుండెల్లి నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అవసరం ఉన్నవారు యాప్ ద్వారా బుక్ చేసుకోవాలి

## తహసిల్దార్ శ్రీనివాస్ చారి

**కొల్చారం ఏప్రిల్ 01 ,(సిరి న్యూస్)** ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కావాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని తాసిల్దార్ అన్నారు. బుధవారం తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ సివిల్ వర్క్స్, అలాగే ఇంటి అవసరాల కోసం ఇసుక ఇసుక కావాల్సిన వారి కోసం తెలంగాణ ప్రభుత్వం మన ఇసుక వాహనం అనే ఒక కొత్త యాప్ ను బుధవారం నుంచి అందుబాటులోకి తెచ్చిందని ఆయన వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్నా వారు మన ఇసుక వాహనం యాప్ ను డౌన్లోడ్ చేసుకుని సంబంధించిన ఇంటి సాంక్షన్ ఆర్డర్, ఇసుక తరలించడానికి వాహనం సంబంధించిన ఆర్ సి ఆన్లైన్ లో అప్లై చేసి పంచాయతీ కార్యదర్శి కలవాలని ఆయన సూచించారు. నిర్మాణం కోసం ఒక టన్నుకు 612 రూపాయలు,ఇతర అవసరాల కోసం ఒకటన్నుకు 1173 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వం పూర్తి విచారణ అనంతరం మండలంలోని ఏదో ఒక ఇసుక రీచ్ నుండి తరలించడానికి తాహసిల్దార్ అనుమతులు ఇవ్వగానే ఇసుక తరలించాలని ఆయన అన్నారు ఇసుక కావాల్సిన వారు అక్రమంగా తరలించకుండా అనుమతుల తోనే తరలించాలని అన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

